

తెలుగు టైమ్స్
Telugu Times






# నాట్స్ లాస్ ఏంజిల్స్ చాప్టర్ సక్సెస్ మీట్ - 2015లో లాస్ ఏంజిల్స్ వేదికగా నాట్స్ సంబరాలు

Back



అమెరికా లాస్ ఏంజిల్స్ లో  ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్  శరవేగంగా విస్తరిస్తోంది. తెలుగువారిని ఒక్కటి చేసే అనేక కార్యక్రమాలతో అందరి మనసులు చూరగొంది. ఈ సందర్భంగా నాట్స్ లాస్ ఏంజిల్స్ సక్సెస్ మీట్ ను చాట్స్ వర్త్ లో ఏర్పాటు చేసింది.. లాస్ ఏంజిల్స్ నాట్స్ కు మద్దతు పలుకుతున్న తెలుగువారికి ప్రత్యేక అభినందనలు తెలిపింది.  వాలీబాల్ టోర్నమెంట్, వేసవి విహారం, ఈటీవీ పాడుతా తీయగా లాంటి ఎన్నో కార్యక్రమాలను లాస్ ఏంజిల్స్ నాట్స్ ఛాప్టర్ ఘనంగా నిర్వహించింది. ఇదే ఉత్సాహంతో  ఇప్పుడు 2015లో లాస్ ఏంజిల్స్ వేదికగా నాట్స్ సంబరాలు ఘనంగా నిర్వహించేందుకు, నాట్స్ వ్యవస్థాపక సభ్యులు వీరయ్య చుండు, డాక్టర్ రవి ఆలపాటి ఆధ్వర్యంలో.. లాస్ ఏంజిల్స్ టీం సన్నద్ధమవుతోంది.

తెలుగువారికి సాయం అందించడంలో.. అనేక కార్యక్రమాలు చేపట్టడంలో లాస్ ఏంజిల్స్ నాట్స్ టీం ఎంతో సమర్థంగా వ్యవహరిస్తోందని, వీరయ్య చుండు టీం సభ్యులను అభినందించారు. ఇదే చొరవ..ఉత్సాహంతో, 2015 నాట్స్  సంబరాలను కూడా అద్భుతంగా నిర్వహించవచ్చని వీరయ్యచుండు అన్నారు.  నాట్స్ చేస్తున్న సేవా కార్యక్రమాలు, నాట్స్ హెల్ప్ లైన్ ...1-888-4-TELUGU ల గురించి... నాట్స్ కోశాధికారి ప్రసాద్ పాపుదేశి వివరించారు.. సేవా కార్యక్రమాలకు అమెరికాలో తెలుగు ప్రజల నుంచి వస్తున్న

## సినిమా వార్తలు


మారుతీ దర్శకుడు కాదా!


ఆదిలోనే బ్రేక్ పడనున్నదా?


కోపం తెచ్చుకున్న హన్సిక!


సంప్రదాయాన్ని వేలెత్తి చూపిస్తున్నాడా!


కథ నచ్చితేనే చేస్తా...గోపీచంద్


మహేష్‌బాబు సినిమానా..మజాకా!

మరికొన్ని

మద్దతే నాట్స్ గౌరవాన్ని పెంచడంతో.. నాట్స్ పరిధిని మరింత పెంచుతుందన్నారు.

ఈ ఏడాది లాస్ ఏంజిల్స్ లో నిర్వహించిన నాట్స్ కార్యక్రమాల వివరాలను చందు నంగినేని వివరించారు. నాట్స్ కోసం పనిచేసే స్వచ్ఛంద సేవకుల అంకిత భావంతోనే లాస్ ఏంజిల్స్ లో ఎన్నో కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని చందు నంగినేని తెలిపారు. 2015 నాట్స్ సంబరాలను హాలీవుడ్ స్టైల్ లో అంగరంగ వైభవంగా జరుపుతామన్నారు.


0 Share 0 Tweet 0 Share 2 Like 0 Google +


## EXPLORE RELATED CONTENT...

- నాట్స్ లాస్ ఏంజిల్స్ చాప్టర్ సక్సెస్ మీట్ - 2015లో లాస్ ఏంజిల్స్ వేదికగా నాట్స్ సంబరాలు
- అమెరికా అంతటా విస్తరిస్తున్న నాట్స్



© 2013 తెలుగుటైమ్స్.నెట్ | All rights reserved.